
శోభాయాత్రలో కర్రసాము చేస్తున్న మహిళలు


శోభాయాత్రలో పోలీస్ బందోబస్తు


శోభాయాత్రను ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్


దిల్‌సుఖ్‌నగర్‌లో స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ ఆధ్వర్యంలో అన్నదానం


శోభాయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి

జై వీర హనుమాన్

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు | జై శ్రీరాం నినాదాలతో మార్మోగిన కాలనీలు

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయాల్లో పంచామృతాభిషేకం, చందనం, నూతన వస్త్రాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కాషాయ జెండాలతో భారీ ర్యాలీలు నిర్వహించారు. చంపాపేట గాంధీ విగ్రహ చౌరస్తాలో భక్తులకు పులిహోర, మజ్జిగ, పంపిణీ చేశారు.ఎమ్మెల్సీ కవిత, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సినీ హీరో పూరీ ఆకాష్ శ్రీధ్యాయంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్లబృందం


ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిను ఆశీర్వదిస్తున్న కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ అర్చకులు


హనుమాన్ ఆలయంలో పూజల్లో పాల్గొన్న చీకోటి ప్రవీణ్‌కుమార్


ఓల్డ్‌మలక్‌పేటలో ఆలయంలో పూజల్లో పాల్గొన్న బాబు సుదర్శన్, బాబు శ్రీనివాస్


మారుతిమందిర్‌లో పూజల్లో పాల్గొన్న ధర్మకర్తలు కిరణ్‌కుమార్, శ్రీనివాస్, చంద్రయ్య


మూసారంబాగ్‌లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పూజలు


గడ్డిఅన్నారం ఆంజనేయస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్, వేణుగౌడ్


మలక్‌పేట పరిధిలోని హనుమాన్ మల్లికార్జున దేవాలయంలో హనుమజ్జయంతి పూజలు


ఆంజనేయస్వామి విగ్రహం ఊరేగింపు


సాహెబ్‌నగర్ త్రినేత్ర ఆంజనేయస్వామి దేవాలయంలో..


వివిధ వేషధారణలో చిన్నారులు


మాదన్నపేట్‌లో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఇన్‌స్పెక్టర్ నరేష్

మలక్‌పేట: వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ అన్నారు. విజయవాడ జాతీయ రహదారిపై మూసారంబాగ్ ఆండాళ్ నిలయం వద్ద రూపాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇన్‌స్పెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. 16 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, నిర్వాహకులు రూపాదేవి, రామకృష్ణ పాల్గొన్నారు.

చాదర్‌ఘాట్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా బ్రహ్మమురళి



చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా చార్మినార్ పీఎస్‌లో డీఐగా విధులు నిర్వర్తిస్తున్న బ్రహ్మమురళి శనివారం బాధ్యతులు స్వీకరించారు. గతంలో ఉన్న ఇన్‌స్పెక్టర్ ఎం.రాజును నగర కమిషనర్ సీవీ ఆనంద్ సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మమురళి మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకరించాలన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మన్సూరాబాద్: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రంగారెడ్డి జిల్లా మహసభలు రాజేంద్రనగర్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా హయత్‌నగర్‌కు చెందిన రమావత్ సక్రును ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమావత్ సక్రు మాట్లాడుతూ.. జిల్లాలో అనేక మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కుల గణన జరపకపోవడంతో బీసీల వెనుకబాటు

నాగోలు: దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ కులగణ జరపకపోవడంతో బీసీలు వెనకబడ్డారని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శనివారం బీసీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ న్యూనాగోలు కాలనీలోని ఎస్‌కే డాంగే భవనంలో బీసీ కులగణపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ బీసీ హక్కుల నాయకులు పాల్గొని కుల గణనపై చర్చించారు. దేశంలో జన గణనతో పాటు కులగణన చేపట్టాలి, బీసీ జనాభా ప్రతిపాదికన, విద్యా , ఉపాధి చట్టసభల్లో రిజర్వేషన్ అమలు జరపాలని కోరారు.

లారీ యజమానుల సమస్యలను పరిష్కరిస్తా


మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్

మన్సూరాబాద్: ఇటుక, ఇసుక లారీల యజమానుల సమస్యలను పరిష్కరిస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ ఇసుక, ఇటుక లారీల అడ్డా వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఆటోనగర్ ఇసుక లారీల పార్కింగ్ స్థలం విషయంలో గతంలో కొందరు ఇబ్బందులు పెట్టటానికి ప్రయత్నిస్తే తాను అడ్డుకుని సమస్యను పరిష్కరించానని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు నర్సింహ్మాగౌడ్, జగదీష్ యాదవ్, కిషన్‌గౌడ్, బీసీ సంఘం నేతలు కనకాల శ్యామ్, లింగంగౌడ్, విజయ్‌గౌడ్, నాయకులు గజ్జి భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్నాం

మన్సూరాబాద్: వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నామని బీఎస్‌ఎన్‌ఎల్ డీజీఎం దినేష్ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆటోనగర్‌లోని బీఎస్‌ఎన్‌ఎల్ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కస్టమర్ సర్వీస్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను నివృతి చేసి ఫిర్యాదులను పరిష్కరించేందుకు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా వసూలు చేస్తున్నామన్నారు. మరో నాలుగైదు నెలల్లోనే 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు శ్రీనివాస్‌రెడ్డి, రవికిషోర్, రాములు, రామ్‌జీ, సిబ్బంది పాల్గొన్నారు.


వినియోగదారులతో మాట్లాడుతున్న డీజీఎం దినేష్

కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది


నూతన సభ్యులను అభినందిస్తున్న కేఎల్‌ఆర్, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

దిల్‌సుఖ్‌నగర్: కష్టపడే ప్రతి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తోందని మాజీ ఎమ్మెల్యే కెఎల్‌ఆర్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కే పురం డివిజన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. ఆలయ చైర్మన్‌గా తలాటి రమేష్ నేత, ధర్మకర్తలుగా బొడ్డుపల్లి మహేందర్, సాయికుమార్, ఉమామహేశ్వరి, మారం సుజాతా రెడ్డి, మంచుకొండ శ్రీనివాస్ గుప్తా, దుర్గాప్రసాద్, సురేందర్‌రావు, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వర్లు, పొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రమేష్ నేత మాట్లాడుతూ.. ధర్మకర్తలతో కలిసి ఆలయ అభివృద్ధి, ఆలయ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, ఖిల్ల మైసమ్మ ఆలయ చైర్మన్ సురేష్, ఎస్‌కే మహమ్మద్, ధన్‌రాజ్ గౌడ్, లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ అందజేత

దిల్‌సుఖ్‌నగర్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో మేలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. జిల్లెలగూడకు చెందిన సున్నాలా కేశవులుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.37,500 చెక్కులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న అరవింద్ శర్మ

నీటిని పొదుపుగా వాడుకోవాలి

నాగోలు: బండ్లగూడ రాజీవ్ స్వగృహ (సహాభావన టౌన్ షిప్) గత కొన్ని రోజులుగా నీటి సమస్యల వేధిస్తోంది. ఈ విషయమై నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ దృష్టికి రావడంతో స్పందించిన కార్పొరేటర్ తన సొంత నిధులు రూ. 2.60 లక్షలతో బోర్ వేయించి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.